# ఉద్యమకారుడు దరువు అంజన్నకు ప్రభుత్వ గుర్తింపు పట్ల సత్కారం

**- : సన్మానించిన ప్రజా, జర్నలిస్టు,విశ్వకర్మ సంఘాలు**

కూకట్ పల్లీ జులై 03 (వాస్తవ తెలంగాణ)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా సేవకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్న ను సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్ల పలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి, ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను మునుముందు చేయబోయే సేవలను గుర్తు చేశారు, గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యమకారులను ప్రజా కళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, జగద్గిరిగుట్టలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో, జగద్గిరిగుట్ట బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో జర్నలిస్ట్ ఎమ్మార్పీఎస్ సిపిఐ



సంఘాల నాయకులు, గాజులరామారంలో విశ్వకర్మ విజ్ఞాన సమితి నాయకులు అంజన్నను సత్కరించారు, వైద్యరత్న సత్యనారాయణ, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాపకులు విజయ్, సాజిద్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు సాయి పంతులు, నవీనాచార్యులు, శివాజీ, సెల్వరాజ్ శ్యామ్, జర్నలిస్ట్ నాయకులు



డప్పు రామస్వామి, తొండ వెంకట్ బాలరాజు సాయిరాజ్ మల్లేష్ రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గన్న, విశ్వకర్మ సేవా సంఘం నాయకులు బ్రహ్మానంద చారి,కృష్ణ చారి, కళాకారుడు తాండూర్ కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు కి శుభాకాంక్షలు తెలిపినా జూపల్లి నరేష్

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/

మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా కాషాయ దళపతి ఎన్ రామ చంద్రరావు నూ నాగారం మున్సిపాలిటీ బిజేపీ సీనియర్ నాయకులు జూపల్లి నరేష్ తార్నాకలో తన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది. జూపల్లి నరేష్ బిజెపి సీని యర్ నాయకులు మాట్లాడుతూ కష్టపడిన కార్య కర్తకు రాష్ట్ర అధ్యక్షుడు బాధ్యతలు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. రానున్న రోజుల్లో కార్యకర్తలు కష్టపడి తెలంగాణ రాష్ట్ర ంలో బిజెపి అధికారమే లక్ష్యంగా పనిచేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో నాగారం బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# రక్తదానం చేయండి నిండు జీవితాన్ని కాపాడండి

**- తల సేమియా చిన్నారుల కు 5000 రక్తం యూనిట్ల సేకరణ**

**- రాష్ట్ర ఐవీఎఫ్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త.**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : ఐ వి ఎఫ్ రాష్ట్ర 12వ వార్షికోత్సవ సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు 5000 యూనిట్లు రక్తం సేకరించాలని లక్ష్యంతో ప్రతి జిల్లాలో ప్రతి డివిజన్ ప్రతి నియోజకవర్గం ప్రతి మున్సిపల్ మండల కేంద్రాలలో రక్తదానం సేకరిస్తున్నట్లు ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ తెలిపారు. ఐ వి ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తూప్రాన్ లో రక్త సేకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. తల సేమియా బాధపడుతున్న చిన్నారులను తమ వంతు సహాయంగా ఆదుకోవాలని ఉద్దేశంతో సమాజ సేవలో భాగంగా రక్త సేకరణ జూన్ 14 నుండి ఈ నెల 6వ తేదీ వరకు సేకరిస్తున్నట్లు ఇప్పటివరకు 4 వేల యూనిట్లు పైగా రక్తం దాతల ద్వారా సేకరించామని తెలిపారు. రక్త సేకరణ కార్యక్రమం ఈనెల 6 వరకు ఉంటుందని చెప్పారు. ఆర్యవైశ్య హాస్టల్ ముషీరాబాద్ ఐ వి ఎఫ్ 12వ వార్షికోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాలు



నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎంసీ రాజమౌళి గుప్తా ఐ వి ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కొడిప్యాక నారాయణ గుప్తా నాచారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శంకరయ్య ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉప్పల నరసింహులు గుప్తా జిల్లా ఉపాధ్యక్షులు కంటాల రాజేశ్వర్ గుప్తా ఐ వి ఎఫ్ డివిజన్ అధ్యక్షులు ఉప్పల అశోక్ గుప్త మండల అధ్యక్షులు కొడిప్యాక నాగరాజ్ గుప్తా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బుక్క




అశోక్ పట్టణ అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ కోశాధికారి మాలే కుమార్ ఐ వి ఎఫ్ యూత్ అధ్యక్షులు ప్రవీణ్, తోట బిక్షపతి ,నంగునూరు సత్యనారాయణ ,సంజయ్ గుప్తా, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఐవిఎఫ్ మహిళా విభాగ అధ్యక్షురాలు గబ్బుల సంతోష లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ గుప్త, జానకిరామ్, శ్రీధర్ లక్ష్మణరావు ,నారాయణ, చందా నారాయణ గుప్తా, లక్ష్మణ రావు, శ్రవణ్ సాగర్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శంకర్పల్లి పట్టణ కేంద్రంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్

శంకర్పల్లి పట్టణ కేంద్రంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి శంకర్పల్లి కురుమ సంఘం ఆధ్వ ర్యంలో జరగనున్నట్లు కురుమ సంఘం సభ్యులు ఓ ప్రకటనలు తెలిపారు. ఈ సంద ర్భంగా కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ జులై 4 శుక్రవారం రోజు శంకర్పల్లి చౌరస్తా లో ఉదయం 10 గంటలకు దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా కురుమ కులస్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని శంకర్పల్లి కురుమ సంఘం నాయకులు అన్నారు.




# శ్రీవాణి భక్తుల ఆరోపణలపై వివరణ


తిరుమల,3జూలై(వాస్తవ ఆంధ్ర)

గురువారం ఉదయం శ్రీవారి ఆలయం ముందు శ్రీవాణి దర్శనాలకు వచ్చిన నలుగురు భక్తులు మీడియాతో మాట్లాడుతూ శ్రీవాణి టికెట్ల జారీలో ఆలస్యమవుతోందని, మంచి గదులు కేటాయించడం లేదని ఆరోపించడం జరిగింది.ప్రతిరోజూ ఉదయం 8.30 గంటలకు తిరుమలలో శ్రీవాణి టికెట్లు జారీ చేయడం జరుగుతోంది. అంతకంటే ఒక గంట ముందు వస్తే మాత్రమే భక్తులను కౌంటర్ వద్దకు అనుమతించడం జరుగుతోంది. అయితే సదరు భక్తులు వేకువఝామున 3.30 గంటలకు వచ్చి నిరీక్షించి, టికెట్ల కేటాయింపులో జాప్యం జరిగిందని, ఎటువంటి అన్నపానీయ సౌకర్యాలను టీటీడీ కేటాయించలేదని ఆరోపించడం సరికాదు. సాధారణంగా శ్రీవాణి టికెట్ కౌంటర్ తెరిచే సమయానికి ముందు నుండి టీ, కాఫీ, పాలు, మజ్జిగ నిరంతరం సరఫరా చేయడం జరుగుతుంది. (ఇందుకు సంబంధించిన ఫోటోలను కూడా ఇక్కడ జతపరచడం జరిగింది)సాధారణంగా గురు, శుక్ర, శని, ఆదివారాల్లో భక్తుల రద్దీ కారణంగా వీఐపీ బ్రేక్ దర్శనాలు లేకపోవడంతో అధిక సంఖ్యలో భక్తులు శ్రీవాణి దర్శనాల కొరకు వస్తుంటారు. ముందు వచ్చినవారికి ముందు అనే ప్రాతిపదికలో పరిమిత సంఖ్యలో ఉండే శ్రీవాణి టికెట్లను టీటీడీ ప్రతిరోజూ



(మరుసటి రోజు శ్రీవారి దర్శనం కొరకు) కేటాయిస్తుంది.సాధారణంగా తిరుమలలో వసతి గదులను పెద్ద మొత్తంలో సాధారణ భక్తులకు కేటాయించడం జరుగుతుంది. శ్రీవాణి భక్తులు సాధారణంగా తిరుపతి నుంచే వసతి తీసుకుని దర్శనానికి వెళ్లడం జరుగుతుంది. కానీ కొంతమంది తిరుమలలో డిమాండ్ చేస్తే అందుబాటులో ఉన్నవి మాత్రమే కేటాయించడం జరుగుతుంది.అయితే టీబీసీ లో గదులు పొందిన భక్తులు గదులు పరిశుభ్రంగా లేవని, బొద్దింకలు ఉన్నాయని ఆరోపించడం జరిగింది.భక్తుల ఆరోపణలు తమ దృష్టికి రాగానే టీటీడీ తిరుమలలోని సదరు భక్తులకు కేటాయించిన టీబీసీ గదుల్లోని పారిశుద్ధ్యంపై తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో గదులన్నీ పరిశుభ్రంగానే ఉన్నాయి. ఎక్కడ గాని అపరిశుభ్రత లేదా బొద్దింకలు లేవు తిరుమలలోని వసతి గదులు, మరుగుదొడ్లను, కంపార్ట్మెంట్లు, దర్శన క్యూలైన్లు, రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు టీటీడీ ఆరోగ్య విభాగం (పారిశు ద్ధ్యం) ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బంది 24%ఇ%7 విశేషంగా కృషి చేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్విరామంగా పని చేస్తుంటారు.వాస్తవాలు ఇలా ఉండగా సదరు భక్తులు టీటీడీపై ఉద్దేశపూర్వకంగా ఆరోపణలు చేయడం ఆక్షేపణీయం.గతంలో ధర్మకర్తల మండలి తీసుకున్న నిర్ణయం మేరకు టీటీడీపై అసత్య ఆరోపణలు చేస్తూ సంస్థ ప్రతిష్టను దిగజార్చే వారిపై టీటీడీ చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తోంది.ఈ సందర్భంగా తిరుమలలో ఉండే రద్దీని, పరిమిత సంఖ్యలోని వసతి గదులను దృష్టిలో పెట్టుకుని భక్తులు కూడా సంయమనంతో టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

# వైభవంగా శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి పార్వేట ఉత్సవం



తిరుపతి,3జులై(వాస్తవ ఆంధ్ర)

శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణవేంక టేశ్వం ్స్వామి పార్వేట ఉత్సవాన్ని శ్రీవారి మెట్టు సమీపంలో గురువారం వైభవంగా నిర్వహిం చారు.ఉదయం 11 గంటలకు ఆలయం నుంచి ఉత్సవమూర్తుల ఊరేగింపు శ్రీవారిమెట్టు సమీపంలోని పార్వేట మండపానికి చేరుకుంది. అక్కడ క్షేమతలిగ నివేదన చేసి పార్వేట ఉత్సవం నిర్వహించారు. ఇందులో దుష్టశిక్షణ కోసం స్వామివారు మూడు సార్లు బళ్లెంను ప్రయోగించారు. ఆస్థానం అనంతరం సాయంత్రానికి స్వామివారి ఉత్సవమూర్తులను తిరిగి ఆలయానికి తీసుకువస్తారు .ఈ సందర్భంగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు భక్తి సంకీర్తనలు ఆలపించారు. భజన బృందాలు భజనలు, కోలాటాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, ఏఈఓ శ్రీ గోపినాథ్, తదితర అధికారులు, శ్రీవారి సేవకులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# మీ లాభాల కోసం కుటుంబాలను రోడ్డు పాలు చేయకండి

**- దాబాలలో మద్యం నిషేధం**

**- అర్ధరాత్రి 12 దాటితే కేసులే : డీఎస్పీ నరేందర్ గౌడ్**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మీ లాభాల కోసమో వ్యాపారాల ఎదగాలనో స్వలాభల కోసం హెూటల్ లో దాభలలో ఆహారపదార్థాల పై నిర్లక్షం వహిస్తే కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి అని నిర్లక్షం వహిస్తే కటిక చర్యలు తప్పవని డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు.తూప్రాన్ పరిధిలోని దాబాలు,హెూటల్, రెస్టారెంట్ ల యజమానులతో తూప్రాన్ లోని ఓ ఫంక్షన్ హాల్ సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. దాబాలో మద్యం సిట్టింగ్ ఏర్పాటు చేస్తే తగిన వ్యక్తులు రోడ్డుపైకి వచ్చి ప్రమాదాలకు గురవుతున్నారు అని అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగితే కుటుంబం మొత్తం రోడ్డుపై పడి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు అని అన్నారు.మీ స్వలభాల కోసం మద్యం సిట్టింగ్ వేసి వారితో



కుటుంబాలతో ఆటలాడితే అదే కర్మ తిరిగి మీకు ఏదో రూపంలో తగులుతుంది అని అన్నారు... సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేయాలి. అన్ని డాబా లో హెూటల్ లో సీసీ కెమెరాలు తప్పకుండా ఉండాలని సూచించారు జాతీయ రహదారి పై ఉన్న దాబాలు సీసీ కెమెరాలతో ఎద్దైన ప్రమాదం జరిగితే వాహనాలు గుర్తించడంలో సులువుగా ఉంటుందని అన్నారు.ప్రమాదాలకు



గురయిన వాహనాలు గుర్తిస్తే అన్యాయం జరిగిన కుటుంబాలకు ఇన్సూరెన్స్ ద్వారానో ఏదో విధంగా కుటుంబాలకు ఆర్థికంగా అదుకొలగుతామని అన్నారు. ప్రతి డాబా ఎంట్రెన్స్ ముందు మద్యం అమ్మబడదు అని బ్యానర్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు, ఈ సమావేశంలో సీఐ లు రంగా కృష్ణ, వెంకట రాజ గౌడ్, నర్సాపూర్ సిఐ, ఎస్ఐ లు శివానందం, చైతన్య కుమార్ రెడ్డి , అహ్మద్, పోలీసులు హెూటల్ యజమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**- మేడ్చల్ జిల్లా బి ఆర్ టి యు అధ్యక్షులు సంబు ప్రభాకర్**



మేడ్చల్ వస్తావా తెలంగాణ

ఈ నెల 9వ తేదిన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా బి ఆర్ టి యు అద్యక్షు సంబు ప్రభాకర్ పిలుపునిచ్చారు. గురువారం పలు కంపెనీల్లోని కార్మికులకు, యజమానులకు సంబు ప్రభాకర్ సమ్మె పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని, లేబర్ కోడ్ లను రద్దు చేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీల యజమానులు సహకరించేందుకు వీలుగా ముందస్తుగా సమ్మె పత్రాలను అందజేసా మన్నారు. మేడ్చల్ జిల్లా లో సంపూర్ణ బంద్ అయ్యేవిదంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ టి యు నాయకులు సిరాజుద్దీన్, బీమ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ హై హైస్కూల్లో ఆరవ తరగతి పదవ తరగతి ఆప్టికల్ ట్రైనింగ్

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పట్టణ పరిధిలో గల జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో ఈరోజు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు వారి సబ్జెక్టులకు సంబంధించినటువంటి పుస్తకాలను వారికి సంబంధించినటువంటి మైక్రో స్పెషల్ అండ్ వారికి సంబంధించినటువంటి ప్రాక్టికల్ ల ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది వెల్టూర్ గ్రామంలో బోయిని శ్రీనివాస్ సార్ అలాగే హెడ్మాస్టర్ ఉబ్బే నాయక్ పూర్ణ కృష్ణ తెలుగు పండిత్. మ్యాస్ శ్రీకాంత్ రెడ్డి అలాగే హిందీ పండితులు ఉపాధ్యాయులు వెల్టూర్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్లో 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు పేరెంట్స్ ను పిలిపించి వారికి తగ్గిన విధంగా స్కూల్లో ఉన్నప్పుడు మేము ఎంతగానో చెప్తాము కావున మీరు కూడా మీ పిల్లలకు విద్యార్థులకు అదేవిధంగా



ప్రేమతో మంచిగా చదువుకొని స్కూలుకు వెళ్లాలి చెప్పాలని శ్రీనివాస్ సార్ చెప్పడం జరిగింది విద్యార్థుల పేరెంట్స్కు ధన్యవాదములు మీయొక్క విద్యార్థుల భవిష్యత్తు మనసులో



ఉంచుకొని భావిభారత్ పౌరులుగా స్వయంకృషితో నిలవాలని భావిస్తున్నాము అన్నారు

